# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



**పైరవీకారుల రాజ్యం వస్తుంది..**

ధరణి పోర్టల్ రద్దు చేస్తే పైరవీకారుల రాజ్యం మళ్లో స్తుంది. దీంతో దళారుల ప్రమేయం పెరిగి రైతుల భూములను గోల్‌మాల్ చేసేఅవకాశం ఉంది. గతంలో భూమి రిజిస్ట్రేషన్ కావాలంటే రైతులు పైర వీకారులను ఆశ్రయించేవాళ్లు. కాంగ్రెస్ వస్తే ధర ణిని తొలగించి మళ్లీ పాత వ్యవస్థను తీసుకు వస్తా మనడం సిగ్గుచేటు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పట్వారీ వ్యవస్థ వస్తది.

-వెంకటయ్య, రైతు, చిలాపూర్, పూడూరు మండలం



**'భూ మాత' పేరుతో దోపిడీ చేస్తరు..**

గతంలో వ్యవసాయ పొలాన్ని పట్టా చేసుకోవా లంటే తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి రైతు గోస పడేవారు. సీఎం కేసీఆర్ తీసుకు వచ్చిన ధరణితో నేరుగా కార్యాలయానికెళ్లి తమ భూమిని అర గంటలో పట్టా చేసుకునే అవ కాశం కల్పించారు. కాంగ్రెస్‌తో రైతులకు కష్టాలు తప్పవు. 'భూ మాత' పేరుతో రైతులను దోపిడీకి గురిచేస్తరు.

- శివరామ్, జినుగుర్తి,తాండూరు



**పాతకాలం పద్ధతులు వస్తయి..**

ధరణి పోర్టల్‌ను తీసేస్తే రైతులకు మళ్లీ కష్టాలే. కౌలు చట్టం, రెవెన్యూ రికార్డుల్లో పాతకాలం నాటి పద్ధతు లను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు చెబు తున్నారు. దీనిద్వారా మళ్లీ పట్వారీల పెత్తనం వస్తుంది. ధరణి ద్వారా రైతుల భూములకు రక్షణ ఉండడంతో పాటు త్వరగా రిజిస్ట్రేషన్లు జరుగుతు న్నాయి. కౌలు చట్టం కూడా ఏమాత్రం ఆమోద యోగ్యం కాదు.

-గోవింద్‌రెడ్డి, రేగడిమైలారం, బొంరాస్‌పేట మండలం



**దళారులు రాజ్యమేలుతారు**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను తీసివేస్తామని చెబుతున్నారు. ధరణి పోర్టల్ తీసివేస్తే ప్రజలు భూ సమస్యల పరిష్కారానికి నానా ఇబ్బం దులు పడుతూ, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ దళారులను నమ్మిమోసపోయే ప్రమాదం ఉంది. మళ్లీ దళారులే రాజ్యమేలుతారు.

- సురేశ్, ఎర్రగడ్డతండాగ్రామం, పెద్దేముల్ మండలం



**ధరణిని తీసేస్తమనడం సరికాదు..**

ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో ఆఫీసుల చుట్టూ తిరిగే పని తప్పింది. ఒక ఎకరం భూమి మా పెద్దనాన్న కొడుకు నుంచి నాకు రావాల్సి ఉండగా, ఎన్నో ఏండ్లు అయినా రాలేదు. కొత్తగా తీసుకొచ్చిన ధరణితో రెండు, మూడు రోజుల్లో పని అయ్యింది. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ధరణి ని తీసేస్తం అని మాట్లడటం సరికాదు.

- సందప్ప, కొర్విచేడ్, బషీరాబాద్ మండలం



**అరిగోస తప్పదు..**

ధరణి రద్దైతే రైతులకు అరిగోస తప్పదు. గతంలో మాది రిగానే అధికారులు, దళారీలతో మోసపోక తప్పదు. పాత పద్ధతిలో ఉన్న రికార్డుల ద్వారా మార్పులు చేర్పులు జరి గేవి. అప్పట్లో భూమిని కొనాలన్నా, అమ్మాలన్నా అధికా రులు, మధ్య దళారీలపై ఆధారపడాల్సి వచ్చేది. ధరణి పోర్టల్ ద్వారా భూ రికార్డులు పూర్తి భద్రంగా ఉంటాయి.

- ఎరుకలి రమేశ్, రైతు, హస్నాబాద్ కొడంగల్



**దళారీ వ్యవస్థకు కాంగ్రెస్ తెర..**

కాంగ్రెస్ తీరు దళారీ వ్యవస్థకు దారి చూపినట్లుంది. ఒక సామాన్యుడు తహసీల్దారు కార్యాలయాల చుట్టూ తిరిగిన రోజులు రైతులు మరువలేరు. వీఆర్‌వోలు ఒకరి భూమి మరొకరికి రాసి పహణీలు, నకళ్లు ఇచ్చేవారు. దీంతో అమా యకపు రైతుల భూములను మరొకరు పట్టాలు చేసుకు న్నారు. భూ సమస్యలపై పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాలేవు.

- పోతుల కృష్ణయ్య, రైతు, కంచన్‌పల్లి, మహ్మదాబాద్




# ధరణి ఉండాల్సిందే..

**రైతుల భూ హక్కులపై వేటు వేసేందుకు** కాంగ్రెస్ పార్టీ కుట్రలకు తెరలేపింది. 'ధరణి' ని తీసేసి 'భూ మాత' అనే పోర్టల్‌ను ప్రవేశపెట్టి రైతులకు అన్యాయం చేసేందుకు సిద్ధమైంది. అన్నింటికన్నా ముఖ్యంగా కౌలుదారుల కాలమ్‌ను తెస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతుండడం రైతులను ఆవేదనకు గురి చేస్తు న్నది. మళ్లీ పైరవీకారుల పెత్తనం వచ్చి రైతుల బతుకులు ఆగమవుతాయని విశ్లేషకులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా ఏండ్లనాటి రైతుల గోస తీర్చిన 'ధరణి'కే మా మద్దతు అని రైతాంగం అంటున్నది.

- రైతుల నోట్లో మట్టి కొట్టేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్
- ధరణిని తొలగించేందుకు కుట్ర
- కౌలు కాలమ్‌తో తిప్పలు తప్పవంటూ రైతుల ఆగ్రహం
- మళ్లీ పటేల్ పట్వారీల వ్యవస్థ వస్తుందని రైతుల్లో ఆందోళన
- 'ధరణి'కే మా మద్దతంటున్న జిల్లా రైతులు

**పాత పద్ధతిలో అవినీతి..**

'ధరణి' రాక ముందు భూ రికార్డులు అస్తవ్యస్తంగా ఉండేవి. ఒక్కో రికార్డులో పదుల సంఖ్యలో కాలమ్స్ ఉండేవి. రాత పద్ధతిలో ఉండే ఆ రికార్డుల్లో అధికా రులు ఇష్టారీతిన మార్పులు, చేర్పులు చేసేవాళ్లు. దీంతో విచ్చలవిడిగా అవినీతి జరిగేది. వాస్తవిక రైతుల భూములు వేరొకరి పేరు మీద రికార్డు అయి పోలీస్‌స్టే షన్లు, కోర్టుల చుట్టూ ఏండ్ల తరబడిగా తిరిగిన సంద ర్భాలు కోకొల్లలుగా ఉండేవి. 2017లో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన సీఎం కేసీఆర్ భూ రికార్డు లన్నింటినీ డిజిటలైజ్ చేశారు. కొత్త రెవెన్యూ చట్టాన్ని తెచ్చి ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చారు. భూ రికార్డుల నిర్వ హణను అధికా రుల చేతుల్లో నుంచి తీసేసి రైతు వచ్చి వేలి ముద్ర వేస్తే తప్ప పట్టా మార్పిడి జరగని పరిస్థితిని తెలం గాణ ప్రభుత్వం తెచ్చింది. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రిజిస్ట్రే షన్, మ్యుటేషన్ ప్రక్రియలు అత్యంత సులభంగా తహసీల్దార్ కార్యాలయాల్లోనే జరుగుతున్నాయి. దీంతో రైతులు ధరణి పోర్టల్ ఉండాల్సిందే అంటు న్నారు. కాంగ్రెస్ నేతలు చెబుతున్నట్లు 'ధరణి'ని తీసేసి భూ మాత పోర్టల్‌ను తీసుకొస్తే రైతులు ధరణి ద్వారా పొందుతున్న ప్రయోజనాలన్నింటికీ దూరం కావాల్సి వస్తుంది. పట్వారీల వ్యవస్థ రావడం వల్ల రైతులు కష్టాలను కొని తెచ్చుకున్నట్లే అవు తుంది.

**'కౌలు' కాలమ్‌తో కష్టాలే :**

భూ రికార్డుల విప్లవాత్మక సంస్కరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పాత పాస్ పుస్తకాల స్థానంలో కొత్త పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. గతంలో ఉన్న పట్టా దారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్‌లలో 20 కాలమ్స్ ఉండగా సీఎం కేసీఆర్ వాటన్నింటికీ చర మగీతం పాడారు. కౌలు కాలమ్‌ను తీసేసి హక్కు దారు కాలం మాత్రమే ఉంచి రైతులకు భూములపై సర్వ హక్కులు కల్పించారు.



**లంచాలు ఇచ్చి మోసపోయాం..**

రైతుల భూసమస్యలతో గతంలో చాలా ఇబ్బందులు పడ్డాం. ధరణి రావడంతో భూసమ స్యలు తొలగిపోయాయి. కాంగ్రెస్ హయాంలో మధ్యవ ర్తులు, దళారులను నమ్ముకొని లంచాలు ఇస్తూ మోసపో యాం. ధరణి పోర్టల్ వచ్చాక రైతులు సామాన్య ప్రజలు భూపట్టాలు మార్చుకోవడానికి, రిజిస్ట్రేషన్లు చేసుకోవా డానికి చాలా సులభమైయింది.

- రుమ్మ వెంకటయ్య, నాగసముందర్, ధారూరు మండలం



**కాంగ్రెస్ వస్తే కష్టాలు తప్పవు**

భూములకు సంబంధించిన విషయాలు ధరణి పోర్టల్ ద్వారా త్వరగా తెలుసుకో వచ్చు. పాత పద్ధతి వస్తే కార్యా లయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. పనులు జరిగేవి కావు.. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే చాలా తిప్పలు పడాల్సి వస్తది.

- టి.మల్లేశం, బంట్వారం

**మళ్లీ అవినీతి పెరుగుతుంది..**



ధరణి రద్దు చేసి పాత రెవెన్యూ వ్యవస్థను తీసుకొస్తా మని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెవెన్యూలో అవినీతి పెరు గుతుంది.. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రూపొందించిన ధరణితో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది.. కాంగ్రెసోళ్లు పాత పద్ధతిలో పట్వారీ వ్యవస్థను తీసు కురావాలని అనడం సిగ్గుచేటు.

-అశోక్‌రెడ్డి, దామస్తాపూర్, మర్పల్లి మండలం



**కొత్త చిక్కులు వస్తయి..**

ఇప్పుడు భూమి రిజిస్ట్రేషన్ చేయించుకోవా లంటే చాలా త్వరగా అవుతుంది. ధరణి వచ్చి నంక ఏ రోజు రమ్మంటే.. ఆ రోజు పోతే ఒక్క రోజులోనే రిజిస్ట్రేషన్ అయిపోతుంది. పాస్ బుక్ వెంటనే ఇస్తున్నారు. కాంగ్రెస్ వస్తే ధర ణిని తీసేస్తమనడం బాధాకరం. 'భూ మాత'తో కొత్త చిక్కులు వస్తయి.

- కురువ బాలరాజు, లక్ష్మీనారాయణపూర్, మండలం యాలాల